గురుకులంలో నూతన పేరెంట్స్ కమిటీ

జ్యోతినగర్, ఆగస్టు 10: రామగుండంలోని ఎస్సీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ చైర్మన్‌గా కాంపెల్లి సతీశ్, వైస్ చైర్మన్‌గా బీ క్రాంతి, ప్రధాన కార్యదర్శిగా మురళీధర్, సంయుక్త కార్యదర్శిగా స్వాతి, కార్యదర్శిగా రొడ్డ రాజేశ్వర్‌రావు, కోశాధికారి సంకె సతీశ్, సలహాదారులు, సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను కలిశారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలంగా సమస్త జనులందరికి తెలియజేయునది ఏమనగా నాయొక్క క్లయింటు అయిన ARELLI SATYANARAYANA S/o.ARELLI SARVAIAH, NTPC Ramagundam ఉద్యోగి గారి భార్య అయిన ARELLI RAMADEVI గారి Date of Birth 19-11-1977 మరియు ఆమె పేరు ARELLI RAMADEVI దీనికి రుజువు ఆమె యొక్క ఆధార్ కార్డు Aadhaar Card No: 5889 7408 1438 నా Client భార్య గారి Date of Birth మరియు పేరుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, ఎవరికైనా ఉన్నచో రెండు రోజులలో మా Office కి వచ్చి మీ అభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు: సం/- **RENUKA JAGIRI**
Advocate & Notary
H.No. 4-5-174/1/A, Annapurna Colony, NTPC
Ramagundam Mandal, Peddapalli Dist. T.G

మల్టీజోన్‌లో 8మంది సీఐల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 10: మల్టీజోన్ 1 పరిధిలో ఎనిమిది మంది సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ 1 ఐజీ శుక్రవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ సర్కిల్ సీఐ ముత్యం రమేశ్‌ను ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీసు సర్కిల్‌కు, వెయిటింగ్‌లో ఉన్న సీఐ కటకం సత్యనారాయణను ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి సర్కిల్‌కు, కేబీఎం ఆసిఫాబాద్ జిల్లా సీఐ ఈ రమేశ్‌ను ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ సర్కిల్‌కు, సీఎస్‌బీ 4 రామగుండం కమిషనరేట్‌లో ఉన్న సీఐ కే జగదీశ్‌ను మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ సర్కిల్‌కు, వెయిటింగ్‌లో ఉన్న సీఐ ఎస్ రాజ్‌కుమార్ గౌడ్‌ను మహబూబాబాద్ జిల్లా కొరివి సర్కిల్‌కు, కొరివి(మరిపేడ) సర్కిల్ సీఐ బీ హతీరామ్‌ను ఐజీ కార్యాలయానికి, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ సర్కిల్ సీఐ ఉపేందర్‌రావును ఐజీ కార్యాలయానికి బదిలీ చేస్తూ ఐజీ ఆదేశాలు జారీ చేశారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:
Sri Marisetti Praveen Kumar S/o Late Narayana R/o Laxminagar Godavarikhani Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

All that the part and parcel of open land to an extent of 228.70 Square yards of plot No. 17 in Sy.No. 153 situated at Pedda Kalvala village of Peddapalli Mandal & District bounded as under:
Boundaries for Plot No.17
East: Plot No.16 of Racharla Rajesh
West: Plot No. 18 & 19 of Vendor
North: Land of others
South: 30 Feet wide road
It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 3 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని కలిసిన సింగరేణి జీఎం

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిని సన్మానిస్తున్న సింగరేణి ఆర్జీ-2 జీఎం

యైటింక్లయిన్ కాలనీ, ఆగస్టు 10 : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను సింగరేణి ఆర్జీ-2 జీఎం ఎల్వీ సూర్యనారాయణ శనివారం రామగుండం ఎన్టీపీసీలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం సింగరేణి సంస్థలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. ఆయన వెంట డీజీఎం పర్సనల్ రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

అధ్వానంగా పత్తిపాక-ల్యాగలమర్రి ఆర్అండ్‌బీ రోడ్డు

రహదారిపై ప్రమాదకరంగా గుంతలు

ధర్మారం, ఆగస్టు 10 : పత్తిపాక-ల్యాగలమర్రి వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలమయమై అధ్వానంగా మారింది. ఈ రోడ్డు ధర్మారం మండలం మల్లాపూర్ నుంచి పెగడపల్లి మండలం ల్యాగలమర్రి వరకు విస్తరించి ఉంది. మల్లాపూర్ శివారులోని పత్తిపాక ఎక్స్‌రోడ్డు నుంచి వయా పత్తిపాక, నర్సింగాపూర్ నుంచి ల్యాగలమర్రి వరకు ఉన్న ఈ రహదారిలో గుంతలు పడి అధ్వానంగా తయారైంది. కరీంనగర్ నుంచి ల్యాగలమర్రి వరకు ప్రతిరోజూ 3 ట్రిప్పులు ఆర్టీసీ బస్సు నడుస్తుంది. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు నిత్యం ఈ రోడ్డు మార్గంలో వెళ్తుంటాయి. అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో బస్సులో వెళ్లే ప్రయాణికులు కుదుపునకు గురవుతుండగా డ్రైవర్లకు ఈ మార్గంలో వాహనం నడపడం ఇబ్బందిగా మారింది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి ఈ రహదారిలో వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆర్అండ్‌బీ శాఖాధికారులు స్పందించి ఈ రహదారిని బీటీ రెన్యూవల్ చేయించి ఇబ్బందుల్లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలివ్వాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టీ.సాగర్

జెండా ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మహేశ్వరి

కోల్‌సిటీ, ఆగస్టు 10 : ప్రభుత్వ స్థలాలలో ఇళ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు టీ సాగర్ డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో శనివారం సీపీఎం ఉత్తర తెలంగాణ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మహేశ్వరి జెండావిష్కరణ చేయగా, జిల్లా కార్యదర్శి యాకయ్య తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో నిరుపేదలు ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, వీరికి రోడ్డు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదలకు ఇండ్ల కేటాయింపును మోదీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. నిరుపేదలకు కేంద్రం రూ.10లక్షల ఇంటి రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.5లక్షలు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలకృష్ణ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఇక్కడ సీపీఎం నాయకులు రామాచారి, భాగ్య, అనూష, సృజన, భవాని, మహేశ్వరి, జమున, వాణి, శివకుమార్, సతీశ్, బాలకృష్ణ క్రాంతితో పాటు పెద్దపల్లి, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల నుంచి గుడిసెవాసులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ధర్మారం, ఆగస్టు10 :ధర్మారం మండల కేంద్రంలో శనివారం మండల బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటి గౌరవాధ్యక్షుడిగా బిరుదుల మల్లేశం, అధ్యక్షుడిగా ఏదుల్ల అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కాదాసి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా లావుడ్యా మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా సున్న లక్ష్మణ్, కోశాధికారిగా గోలాడ స్వామితోపాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతి

రేశవేని శ్రీనివాస్

జూలపల్లి, ఆగస్టు 10: వెంకట్రావ్‌పల్లి మాజీ సర్పంచ్ రేశవేని రాధ భర్త, బీఆర్ఎస్ నాయకుడు, శ్రీనివాస్ (48) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. శ్రీనివాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. వైద్యం చేయించుకోడానికి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్‌లోని దవాఖానలకు వెళ్లినా నయం కాలేదు. ఆరోగ్య పరిస్థితి విషమించి తనువు చాలించాడు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో చురుగ్గా పాల్గొన్నాడు. పార్టీ మండల కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. అలాగే జూలపల్లి ఏఎంసీ డైరెక్టర్‌గా కొనసాగాడు. కాగా మాజీ ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పెనాల్టీ సర్క్యులర్ రద్దుకు డైరెక్టర్ అంగీకారం

రామగిరి, ఆగస్టు 10 : సింగరేణి యాజమాన్యం తీసుకువచ్చిన పెనాల్టీ సర్క్యులర్‌ను రద్దు చేసేందుకు డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్ అంగీకరించినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. ఈమేరకు ఆర్జీ-3 సివిల్ విభాగంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్యంతో, ఇతర కారణాలతో డ్యూటీకి రాకపోయినా, గైర్హాజరు పేరిట యాజమాన్యం కాంట్రాక్టర్ బిల్లులో పెనాల్టీ పేరిట రికవరీ చేయడం వల్ల చాలా మంది కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ విషయమై తమ యూనియన్ రాష్ట్ర కమిటీ సింగరేణి సీఎండీ, డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్లగా ఈ నెల 9న కొత్తగూడెంలో మరోసారి డైరెక్టర్ ఎన్వీకే శ్రీనివాస్‌ను కలిసి విన్నవించగా, వెంటనే స్పందించిన ఆయన సర్క్యులర్ రద్దుకు అంగీకరించినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సదయ్య, రాంబాబు, నరేశ్, నల్ల శ్రీనివాస్, నవీన్, క్రాంతి కుమార్, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

షరుతులు లేకుండా రైతు రుణ మాఫీ చేయాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 10: కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రైతులకిచ్చిన రైతు రుణమాఫీ హామీని ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల వరకు వర్తింపజేయాలని బీజేవైఎం పటణాధ్యక్షుడు కుక్క వంశీ సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో బీజేవైఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యంకానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ప్రజల సమస్యలు తీర్చాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిలదీస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని బీజేపీ పట్టణాధ్యక్షుడు కావేటి రాజగోపాల్ ప్రకటించారు. ఇక్కడ సాయికిరణ్, ఆనాసి వంశీపటేల్, అలుస గణేశ్, వంశీ, మహేశ్, వెంకటేశ్, రవితేజ, ఆకాశ్, అర్జున్, బీజేపీ నాయకులు దాడి సంతోశ్, పొల్సాని సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ప్రతీనెల రెండో శనివారం విద్యా సంస్థలు సెలవు దినంగా పాటించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు అమలు పర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అలాంటి విద్యా సంస్థలపైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ కోరారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, విద్యాధికారుల కళ్లెదుటే నిబంధనల యథేచ్ఛగా ఉల్లంఘించినా పట్టించుకున్న పాపాన పోవడంలేదని ఆరోపించారు.

దండోరాను జయప్రదం చేయండి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 10: ఆగస్టు 13న, ఢిల్లీ నుంచి మంద కృష్ణ మాదిగ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా లక్ష డప్పులతో స్వాగతం పలుకుతూ విజయ దండోరా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంథెన చందు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మందకృష్ణ మాదిగ పోరాటం ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. దండోరాకు ప్రతి మాదిగ బిడ్డ ఇంటికి తాళం వేసి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇక్క డ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సిరిసిల్ల శంకర్, ఎమ్మార్పీస్ నాయకులు మల్లేశ్, తాండ్ర శ్రీనివాస్, రామస్వామి, నరేశ్, తదితరులున్నారు.

క్రీడాకారుడికి చేయూత

ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎన్‌సీపీ నాయకులు

కోల్‌సిటీ, ఆగస్టు 10 : రామగుండం పట్టణానికి చెందిన నిరుపేద క్రికెట్ క్రీడాకారుడికి ఎన్‌సీపీ నాయకులు చేయూతనందించారు. గోదావరిఖనిలోని ఎన్‌సీపీ కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారుడు షానవాజ్ హుస్సేన్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్‌యాదవ్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న హుస్సేన్‌ను శాలువాతో సత్కరించారు. క్రీడాకారులకు ఎన్‌సీపీ వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గోలివాడ ప్రసన్నకుమార్, సంకె రాజు, డా.గూడసాయి చందర్, చెన్నూరి నాగరాజు, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన నాడి

గుంజపడుగు గ్రామస్తుల సమస్యలు వింటున్న శ్రీనుబాబు

మంథని రూరల్, ఆగస్టు 10: మంథని నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం జననాడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం మండలంలోని గుంజపడుగు గ్రామంలో జననాడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల వద్ద పలు వినతులను స్వీకరించారు. గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేలా డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు అయిలి ప్రసాద్, ఊదరి శంకర్, తదితరులున్నారు.

భక్తులకు దుప్పట్లు పంపిణీ

మహిళలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రామారావు

ధర్మారం, ఆగస్టు 10: ధర్మారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు, శ్రీ అమ్మ భగవాన్ సేవా సమితి కన్వీనర్ పూస్కూరు రామారావు ఆధ్వర్యంలో శనివారం అమ్మ భగవాన్ పద్మమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రామారావు స్వగృహంలో ఈ వేడుకలు జరగ్గా ఈ సందర్భంగా అమ్మ భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 216 మంది భక్తులకు రామారావు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

హాస్టల్‌ను సందర్శించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు

హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతున్న హ్యూమన్ రైట్స్ సభ్యులు

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 10: పట్టణంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర హాస్టల్‌ను శనివారం హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సందర్శించింది. ఇక్కడ మరుగుదొడ్లు, నీటి వసతి, డార్మెంటరీలను పరిశీలించి అధ్వానంగా ఉన్నాయన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకులం పాఠశాలలో విద్యార్థి మృతి చెందాడని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఇక్కడ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్‌గౌడ్, లీగల్ అధ్యక్షుడు నా ముతాబాద్ కిరణ్, జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగుల కనకరాజు, కన్వీనర్ కడమండ శ్రీహరి, వేయగండ్ల శ్రీను, కర్రావుల రామరాజు, రాకేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని రూరల్, ఆగస్టు 10: మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన నర్ర శ్రీ నివాస్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. శనివారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్,తగరం శంకర్‌లాల్ ఉన్నారు.

వీహెచ్ఆర్ ఫౌండేషన్ సేవలు విస్తృతం చేస్తాం

కోల్‌సిటీ, ఆగస్టు 10 : రామగుండంతోపాటు జిల్లా వ్యాప్తంగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేస్తామని ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రతినిధులు, పాలకుర్తి మాజీ ఎంపీపీ వ్యాళ్ల అనసూయ-రాంరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని ఒక ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నారై హరీశ్ రెడ్డి ఒక గొప్ప సంకల్పంతో స్థాపించిన ఈఫౌండేషన్ గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమంది నిరుపేదలకు భరోసాగా నిలవడం గర్వంగా ఉందన్నారు. పలువురికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాము, సభ్యులు తిరుపతి, యుగంధర్, తిరుమల్, బొల్లం మధు,బైరం సతీశ్, మామిడి సత్యనారాయణ, పూదరి కుమార్, శేఖర్, రాజ్‌కుమార్, గంట రవి తదితరులున్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 10: తెలంగాణలోని పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం సీఐటీయూ అనుబంధ సంఘం తెలంగాణ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు హాజరై మాట్లాడుతూ, ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిపడ్డ వేతనాలు చెల్లించాలని, లేనియెడల రానున్న రోజుల్లో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీపెల్లి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడ నాయకులు ఏండీ ఖాజా, లక్ష్మణ్, నాగయ్య, నరేశ్, అశోక్, తిరుపతి, రాజయ్య, అశోక్, వెంకటేశ్, బాబన్న, దేవేందర్, ప్రేమ్‌కుమార్ తదితరులున్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

రామగిరి, ఆగస్టు 10 : మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన సందెవేన బాణయ్యకు సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. హమాలీ పని చేసుకునే బాణయ్య రెండు కాళ్లు విరరగా, చికిత్స చేయించుకొని ఇంటి వద్ద నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. దీంతో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొలుగూరి శ్రీనివాస్ సభ్యులతో కలిసి శనివారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ కేశవరెడ్డి, డా.మేకల శరణ్యమారుతి, శ్రీనివాస్ గుప్తా, గాండ్ల మోహన్, చందుపట్ల ప్రతాప్‌రెడ్డి, కదారి కళాధర్ రెడ్డి పాల్గొన్నారు.

హెచ్ఆర్ అధికారులకు వినతి

జ్యోతినగర్, ఆగస్టు 10: ప్రజల్లో జాతీయ భావాలను నింపేందుకు ఈ నెల 9 నుంచి 15 వరకు జరిగే హర్‌ఘర్ తిరంగా కార్యక్రమానికి సహకరించాలని శనివారం ఎన్టీపీసీ హెచ్ఆర్ అధికారులను బీజేపీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయడానికి ఐదు వేల జాతీయ జెండాలను అందించాలని కోరారు. ఇక్కడ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసిపేట శివాజీ, మహిళా మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, శివారమ్, సునీల్, సురేందర్, శివ, అజయ్ ఉన్నారు.

అట్టహాసంగా జాతీయ కళోత్సవాలు

వేదికపై మాట్లాడుతున్న ఏవీ లక్ష్మీనారాయణ

జ్యోతినగర్, ఆగస్టు 10: తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఎన్టీపీసీ ఈడీసీ ఆడిటోరియంలో జాతీయస్థాయి కళోత్సవాలు, 'నల్ల వజ్రం' పురస్కారాల కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా సబ్‌రిజిస్ట్రార్, సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ ఏవీ లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, అడిషనల్ డీసీపీ సీ రాజు, ఏసీపీ ప్రతాప్, సినీ నటుడు శివారెడ్డి, అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామలింగారెడ్డి హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. సభ కార్యక్రమాల మొదటి రోజు సినీ నటుడు, మిమిక్రి ఆర్టిస్టు శివారెడ్డి మిమిక్రీ అలరింప చేసింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మరుగున పడుతున్న కళను వెలికితీయాలని, ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పడిన తారా ఆర్ట్స్ అకాడమీ జాతీయస్థాయి కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. స్థానిక గోదావరిఖని నివాసి అయిన అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేశ్ వివిధ విభిన్న రంగాల్లో ప్రతిభావంతులైన వారికి నల్ల వజ్రం పురస్కారాలు అందజేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు సంకె రాజేశ్, కోశాధికారి మేకల శ్రీధర్ యాదవ్, కే స్వామి, మేజిక్ రాజా, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగుళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

RENT / LEASE
★అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE
★అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును.
Ph: 9390978999 / 7702388808.
NT-331219

TO-LET
★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును.
Ph: 9390978999 / 7702388808.
NT-331217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రతినిధులుగా వామపక్ష నాయకులను ఎన్నుకోవాలి

గోదావరిఖని, ఆగస్టు 10: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసే వామపక్ష పార్టీల నాయకులను చట్టసభల్లో ప్రతినిధులుగా ఎన్నుకోవాలని ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య అన్నారు. శనివారం జీడీకె 11 ఇంక్లైన్ జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. చట్టసభలో కార్మికవర్గం గొంతును వినిపించే ప్రతినిధులు లేక సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అలాగే జేసీసీ, స్ట్రక్చర్ సమావేశాలను ఏర్పాటు చేయడం లేదన్నారు. ఈ 11ఇంక్లైన్ గనిలో పనిస్థలాల్లో సరైన వెంటిలేషన్ లేదని, మ్యాన్ రైడింగ్ ట్రాలీలను పంపకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీడీకే 5 ఇంక్లైన్ నుంచి 11ఏ ఇంక్లైన్‌కు విధులకు వచ్చే కార్మికులకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. ఇక్కడ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, నాయకులు ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, ఎంఏ గౌస్, నాయిని శంకర్, చక్రపాణి, ఆరెల్లి రాజేశ్వర్‌రావు, ఏవీఎస్ ప్రకాశ్, పొన్నం రంజిత్, తాళ్లపెల్లి శ్రీనివాస్ ఉన్నారు.

ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

మంథని, ఆగస్టు 10: ఆర్టీసీ ప్రయాణికులకు బస్సుల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కరీంనగర ఆర్ఎం సుచరిత అన్నారు. శనివారం మంథని ఆర్టీసీ ఉద్యోగులతో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రావణమాసం సందర్భంగా అనేక శుభకార్యాలు ఉన్న నేపథ్యంలో ఎక్కడ కూడా ప్రయాణికులకు ఇబ్బందులు కలుగవద్దన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భూపతి రెడ్డి, డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, ఎల్‌హెచ్ శ్రీనివాస్, ఎస్‌డీఐ గోపాల్‌లతోపాటు ఉద్యోగులున్నారు.

ఆర్యవైశ్యుల వనభోజనాలు

సుల్తానాబాద్ రూరల్, అగస్టు 10: ఆర్యవైశ్యుల వన భోజనాల కార్యక్రమంలో సందడి వాతావరణం నెలకొంది. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని బొంతకుంటపల్లి గ్రామ పరిధిలోని రిసార్ట్‌కు సుల్తానాబాద్ పట్టణంలోని దాదాపు 800 మంది ఆర్యవైశ్యులు కుటుంబసభ్యులతో శనివారం వన భోజనాలకు వెళ్లారు. సరదాగా ఆట పాటలు, వివిధ కార్యక్రమాలను నిర్వహించి సాయంత్రం వరకు సరదాగా గడిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యుల నాయకులు నగునూరి అశోక్, కొమురవెల్లి భాస్కర్, చకిలం మారుతి, అల్లంకి లింగమూర్తి, పల్లా శ్రీనివాస్, కేబీ శ్రీను, వెంకటరాజం, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని అక్కున చేర్చుకున్న వీర మాధవ్

విద్యానగర్, ఆగస్టు 10 : ఇద్దరు కూతుళ్లున్నా పోషించేందుకు ముందుకు రాకపోవడంతో వృద్ధుడిని వీబీ ఫౌండేషన్ చైర్మన్ సీపెల్లి వీరమాధవ్ అక్కున చేర్చుకున్నారు. వన్‌టౌన్ సీఐ సరిలాల్ చొరవతో వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేటకు చెందిన ఇల్లందుల లింగయ్య గౌడ్ కరీంనగర్ బస్టాండ్‌లో తిరుగుతుండగా కరీంనగర్ వన్‌టౌన్ సీఐ చూశారు. లింగయ్య గౌడ్‌ను విచారించగా, తన ఇద్దరు కూతుళ్లు పోషించేందుకు ముందుకు రావడం లేదని చెప్పుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో చలించిన సీఐ వెంటనే వీరమాధవ్‌కు సమాచారమివ్వగా, వీరబ్రహ్మేంద్ర అనాథ ఆశ్రమంలో చేర్చుకున్నారు. వీర మాధవ్ మాట్లాడుతూ, నిరాదరణకు గురైన వృద్ధులు 9949914242లో సంప్రదించాలని సూచించారు.

మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి కృషి

గోదావరిఖని, ఆగస్టు 10: మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో మాట్లాడి కృషి చేయనున్నట్లు ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధానకార్యదర్శి మిర్యాల రంగయ్య అన్నారు. శనివారం భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన రామగుండం రీజియన్ మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. పది సంవత్సరాలుగా మైనింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్ ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి రాజారత్నం, నాయకులు ఆరెల్లి పోషం, జీగురు రవీందర్, రాంచంద్రారెడ్డి, మాదన మహేశ్, రంగు శ్రీనివాస్, మైనింగ్ స్టాఫ్ నాయకులు మిట్ట శంకర్, తదితరులున్నారు.

అలరించిన బాల్ మేళా

చిన్నారి ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో

ఫర్టిలైజర్‌సిటీ, ఆగస్టు 10: పట్టణంలోని ఆపిల్ కిడ్స్ స్కూల్‌లో శనివారం జరిగిన బాల్ మేళా అలరింప చేసింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మేళాను ప్రారంభించగా చిన్నారులు నూతనంగా నేర్పిస్తున్న విద్యాభ్యాసానికి సంబంధించిన వస్తువులను ప్రదర్శించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ గాలి సునీత, చందు, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులున్నారు.